www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
ఆదివారం | 11 | మే | 2025
పేజీలు 7

# నేడు సుశీలమ్మ సంస్మరణ సభ

## హాజరు కానున్న కూనంనేని, పువ్వాడ అజయ్



**ప్రజాపక్షం/ఖమ్మం :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నాయకురాలు, మాజీ సర్పంచ్ తూము సుశీలమ్మ సంస్మరణ సభ ఆదివారం రాయన్నపేట గ్రామంలో నిర్వహించనున్నట్లు సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు నేడొక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ సంస్మరణ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

మిగతా 2లో..

# అంతరాయం లేకుండా విద్యుత్‌ను అందించటమే ప్రభుత్వ లక్ష్యం

## - అభివృద్ధి కార్యక్రమాలను శంకుస్థాపన చేసిన డిప్యూటీ సిఎం భట్టి, మంత్రి పొంగులేటి





2లో

# తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగు

## -మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించిన మంత్రి తుమ్మల



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీటిని అందించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి

మిగతా 2లో..


# సంస్మరణ



ఉన్నతమైన జీవిత లక్ష్యాలతో
చివరి శ్వాస దాకా ఆదర్శ కమ్యూనిస్టుగా
నిలిచి నడిచి నడిపించిన అమరజీవి
కా॥ తూము సుశీలమ్మ గారికి
సంస్మరణ వేళ అశ్రునివాళి..



అమరజీవి కా॥ తూము ప్రకాశరావు గారు

కష్టకాలంలో మొక్కవోని దీక్షతో కుటుంబాన్ని నడిపించడమే కాక పార్టీకి దన్నుగా నిలిచిన మీ స్ఫూర్తి ఎందరికో ఆదర్శం. మీ మాట బాట మాకు మార్గదర్శి, మీ ఆశయం సదా అనుసరణీయం
మీ మాటే మా మాట మీరు చూపిన బాటలో నడుస్తూ మీ ఆశయసాధనకు పున : రంకితమవుతూ...

అమరజీవి కా॥ తూము సుశీలమ్మ గారు
మాజీ సర్పంచ్, రాయన్నపేట, సిపిఐ సీనియర్ నాయకురాలు
బోనకల్ మం॥, ఖమ్మం జిల్లా.

కుమార్తెలు - అల్లుళ్లు :
బత్తినేని నీరజ - నాగప్రసాదరావు
పారా వనజ కుమారి - శ్రీనివాసరావు

మనుమళ్లు - మనుమరాళ్లు :
బత్తినేని ప్రకాష్ - స్వాతి
బత్తినేని రాకేష్ - డా॥ లలిత
పారా ప్రణీత్ - ప్రత్యూష
ఏనుగు డిల్లీబాబు - శ్రావ్య

కుమారుడు - కోడలు :
తూము రోషన్ కుమార్ - సుజాత

మనుమడు
తూము జయప్రకాష్

ముని మనుమడు :
బత్తినేని రేయాన్

ముని మనుమరాళ్లు :
బత్తినేని జష్వి
బత్తినేని ధాత్రి

సిపిఐ రాయన్నపేట గ్రామ శాఖ

సంస్మరణ సభ : ది.11-05-2025 ఆదివారం ఉదయం గం॥ 10-00లకు
రాయన్నపేట గ్రామం, బోనకల్ మం॥లో జరుగను.

### అంతరాయం లేకుండా

# విద్యుత్‌ను అందించటమే ప్రభుత్వ లక్ష్యం






**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** రైతులకు, విద్యుత్ వినియోగదారులకు రెప్పపాటు కూడా అంతరాయం కలుగకుండా ఉండేందుకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్‌శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపి రామసహాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు జారే ఆదినారాయణ, తెల్లం వెంకట్రావు, రాందాస్‌నాయక్‌లతో కలిసి పర్యటించారు. నియోజకవర్గంలో రూ.37.80కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఐదు సబ్‌స్టేషన్లు , మరో సబ్ స్టేషన్ ఆధునీకరణ పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై అధికారులతో రివ్యూ నిర్వహించి బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క మాట్లాడుతూ ఏ ఒక్క రైతు సోదరుడు గాని, విద్యుత్ వినియోగదారుడు ఇబ్బంది పడకూడదని ఎమ్మెల్యే విన్నపంతో అశ్వారావుపేటలో 6సబ్‌స్టేషన్లను మంజూరు చేశామని, ఒకే నియోజకవర్గంలో ఒకేసారి రూ.40కోట్లతో సబ్‌స్టేషన్లు మంజూరు చేయడం మీ ఎమ్మెల్యే పట్టుదల వల్లే జరిగిందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చాక మన నిధులు వనరులు మనకే చెందాలని ఆనాడు ప్రత్యేక తెలంగాణ కోసం పదేళ్ళు రాష్ట్రాన్ని పాలించిన టిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని జలగల్లా పీల్చి పిప్పి చేసిందని, అడ్డగోలుగా సంపాదించిన డబ్బు ఫామ్ హౌస్ నుండి ఖర్చు పెడుతూ సభలు పెట్టి నోటికొచ్చినట్లు మాట్లాడున్నారని, బిఆర్ఎస్ ఇచ్చిన హామీ ఒక్కటైన ఇవ్వలేదని, ఇచ్చినహామీలు నెరవేర్చలేదన్నారు. కాళేశ్వరం పేరుతో లక్ష కోట్లు తెచ్చి గోదావరిలో పోశారని, ఏడు లక్షల కోట్లు అప్పు ప్రభుత్వం మీద పడేసారన్నారు. మన ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇళ్లు ఒకేసారి మంజూరు చేసుకున్నామని, ఏడాదిలో 57వేల ఉద్యోగాలు ఇచ్చామని, మరో ముప్పై వేల ఉద్యోగాలు ఇచ్చే ఏర్పాటు చేస్తున్నామని, 9 వేల కోట్లతో రాజీవ్ వికాస్ ద్వారా నిరుద్యోగులకు ఆసరా కల్పిస్తున్నామని అన్నారు. కేసిఆర్ ప్రవేశపెట్టిన ఏ సంక్షేమ పథకం ఆపలేదని, ఇంకా పెంచి పథకాలు అమలు చేశామని, ధనిక రాష్ట్రాన్ని దివాళా తీసిన నీకు సన్నబియ్యం ఇచే సోయే రాలేదని, 90లక్షల కుటుంబాలకు సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టామని తెలిపారు. గిరిజన నియోజకవర్గాల్లో భూముల విషయంలో మహిళలపై దాడులు చేశారని, 12500కోట్ల నిధులతో గిరిజనులు వ్యవసాయం కోసం ఇందిర గిరి జలవికాస్ పథకాన్ని ప్రవేశపెడుతున్నామని, 200యూనిట్ల ఉచిత విద్యుత్ ఇచ్చి ఎన్నికల హామీ నిలబెట్టుకుని పేదల కళ్ళలో ఆనందం చూస్తున్నామన్నారు. కేసిఆర్‌కి, కేటిఆర్‌కి, అల్లుడికి ఆలోచన రాలేదని, స్త్రీలకు ఉచిత బస్ ప్రయాణాన్ని, ఇందిరమ్మ ప్రభుత్వం తీసుకు వచ్చిందని, ఉచిత బస్ పథకం ఆపేయాలని కేసిఆర్ అంటున్నాడని, పదేళ్లు రాష్ట్ర సంపద మొత్తం దోచుకుని వరంగల్ సభలో కేసిఆర్ కాంగ్రెస్ మీద బురదజల్లుతున్నారని, రాష్ట్ర సంపద నాలుగు కోట్ల ప్రజలకు పంచుతాం తప్పా కేసిఆర్ మాదిరి దోచుకోమని, ప్రజా ప్రభుత్వంలో మెరుగైన పాలన చేస్తున్నదని తెలిపారు. మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ఉచిత విద్యుత్ తీసుకువచ్చింది కాంగ్రెస్ హాయాంలో వైఎస్ఆర్ తీసుకువచ్చారని, నాణ్యమైన కరెంట్ ఇవ్వడమే ధ్యేయంగా అడుగులు వేస్తున్నామని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాలేదని, అసెంబ్లీ సాక్షిగా చెబుతున్నా ప్రతిపక్షాల నానా యాగీ చేస్తున్నారో అర్థం కావటం లేదని, ఆనాటి బిఆర్ఎస్ రాష్ట్రాన్ని దగా చేశారని, రాష్ట్రం చాలా ఆర్థిక సంక్షోభంలో ఉందని, ఇచ్చిన వాగ్దానాలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని, దేశ చరిత్రలో మొట్టమొదటిసారిగా తెలంగాణలో సన్న బియ్యం ఇస్తున్నామన్నారు. ధరణి పుణ్యమా అని దగా పడ్డ రైతన్నలకు బాసటగా భూభారతి దేశానికి రోల్ మోడల్‌గా నిలిచిందని, రాజీవ్ యు వికాసం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గానికి 4వేల మందికి రూ.8వేల కోట్ల రూపాయలు ఇస్తున్నామని, 9 నెలల్లో 25వేల రైతులకు రూ.21వేల కోట్లు రుణమాఫి చేశామని, ధాన్యానికి మద్దతు ధరతో పాటుగా బోనస్ కూడా జమచేస్తుమన్నారు. బిఆర్ఎస్ పాలనలో 8లక్షల 19వేల కోట్ల అప్పులు చేశారని, వాటి వడ్డీలు 6500కోట్లు కడుతున్నామని, గత పాలకులు ఉప ఎన్నికల్లో బొమ్మలు చూపించే వాళ్లని అన్నారు. కాంగ్రెస్ హాయంలో 5లక్షలతో ఇళ్లు నిర్మించి ఇస్తున్నామని, రాష్ట్రంలో అభివృద్ధి ఇంకా చేయాల్సింది కొండంత ఉందని అన్నారు. నిరుద్యోగ యువతకి 57,652 ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదని, ప్రభుత్వం చేస్తున్న అన్ని అభివృద్ధి ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ఈ ప్రభుత్వం రాబోయే మూడున్నరేళ్లు కూడా ప్రజలు అభిమానాలు ప్రేమ పొందేలా పరిపాలిస్తామని హామీ ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, వివిధశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగు

(మొదటిపేజీ తరువాయి)



చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. శనివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రఘునాథపాలెం మండలం గడ్డికుంట తండా వద్ద గల గ్రావిటీ 5 కెనాల్, బావోజీతండా, రాములు తండా వద్ద గల చెరువులను సందర్శించారు. చెరువుల వద్ద పూలు చల్లి పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ మంచుకొండ ఎత్తిపోతల పథకం ట్రయల్ రన్ ద్వారా చెరువులకు నీటి విడుదల చేపడుతున్నామన్నారు. రూ. 66.33 కోట్ల ఖర్చుతో మంచుకొండ ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ ప్రాజెక్టుతో 2400 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందన్నారు. ప్రతి ఎకరానికి సాగునీటిని అందించే లక్ష్యంగా తాను పని చేస్తున్నట్లు తెలిపారు. రైతుల సహకారంతో పైపులైన్ నిర్మాణం పూర్తయిందని రాబోయే వానాకాలం పంట సీజన్ నుండి మంచుకొండ ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీటిని విడుదల చేస్తామన్నారు. ట్రయల్ రన్ ద్వారా చెరువులు నింపుతున్నట్లు తెలిపారు. రేగులకుంట చెరువు నుండి నీరు సర్‌ప్లస్ అయి నల్లకుంట చెరువు మల్లేపల్లికి చేరుకుంటున్నాయని మంత్రి తెలిపారు. మూడు రోజుల వ్యవధిలో మస్తాని కుంట, మంచుకొండకు నీరు విడుదల చేసేలా అధికారలు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ పథకం ద్వారా రఘునాథపాలెం మండల పరిధిలో సాగునీటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, ఇరిగేషన్ ఈఈ అనన్య, డిఈ ఝాన్సీ, ఏడిఏ కొంగర వెంకటేశ్వరరావు, విద్యుత్ శాఖ డిఈ రామారావు, తహసీల్దార్ లూథర్ విల్సన్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మానుకొండ రాధాకిషోర్, ఆత్మ కమిటీ ఛైర్మన్ దిరిశాల వెంకటేశ్వర్లు, సొసైటీ ఛైర్మన్ తాతా రఘురాం, ఏఎంసి డైరెక్టర్ తమ్మిని నాగేశ్వరరావు, కాంగ్రెస్ మండల కన్వీనర్ వాంకుడోత్ దీప్లానాయక్, బండి వెంకన్న, దరావత్ రామ్మూర్తి, దేవ్‌సింగ్, లక్ష్మణ్ గౌడ్, దుంపటి నగేష్, బండి నాగేశ్వరరావు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు సుశీలమ్మ సంస్మరణ సభ

(మొదటిపేజీ తరువాయి)

పోతినేని సుదర్శన్, టిడిపి నాయకులు వాసిరెడ్డి రామనాథం, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, బత్తినేని చారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు బత్తినేని నాగప్రసాద్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తూము రోషన్‌కుమార్, ప్రకాష్ ప్రాజెక్ట్స్ ఛైర్మన్ బత్తినేని ప్రకాష్ హాజరుకానున్నట్లు ఆనందరావు తెలిపారు. ప్రముఖ వైద్యులు గోర్కీతో పాటు సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, బిఆర్ఎస్, టిడిపిలకు చెందిన పలువురు నేతలు హాజరుకానున్నారని ఆయన తెలిపారు.

## వెంకటయ్యకు నివాళులర్పించిన మంత్రి తుమ్మల



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** కోయచలక మాజీ ఉప సర్పంచ్ చెరుకూరి పూర్ణచందర్‌రావు తండ్రి చెరుకూరి వెంకటయ్య ఇటీవల మృతి చెందారు. ఆయన మృతిపట్ల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. శనివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోయచలకలోని వారి స్వగృహంకు వెళ్లి వెంకటయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ ఛైర్మన్ దిరిశాల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సుశీలమ్మ కుటుంబాన్ని పరామర్శించిన తుమ్మల యుగంధర్



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఇటీవల మృతి చెందిన సిపిఐ సీనియర్ నాయకురాలు, మాజీ సర్పంచ్ తూము ప్రకాశరావు సతీమణి తూము సుశీలమ్మ ఇటీవల మృతిచెందారు. సుశీలమ్మ కుటుంబాన్ని శనివారం కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ పరామర్శించారు. ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సుశీలమ్మ కుమారుడు సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్‌ను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బత్తినేని చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ బత్తినేని నాగప్రసాదరావు, ప్రకాష్ ప్రాజెక్ట్స్ ఛైర్మన్ బత్తినేని ప్రకాష్, ఆత్మ కమిటీ ఛైర్మన్ రాంకోటేశ్వరరావు, ఆర్ఎంపిడబ్ల్యూటిఏ టిఎస్ జిల్లా అధ్యక్షులు కొండలరావు, సిపిఐ శాఖ కార్యదర్శి ఏలూరి పూర్ణచందర్‌రావు, పల్లెబోయిన కొండలరావు, కొంగర పూర్ణచందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దు



**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** కొనుగోలు కేంద్రాలకు రైతులు వరి ధాన్యాన్ని విక్రయించేందుకు తీసుకువచ్చిన వారికి ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని, సన్న చిన్న తారతమ్యం లేకుండా అందరికీ సమానంగా వసతులు కల్పించాలని తహశీల్దార్ సుధీర్ తెలిపారు. జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాల మేరకు శనివారం తిరుమలాయపాలెం మండలంలోని జూపెడ ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని ఐకెపి ఎపిఎం కొట్టే వెంకటేశ్వర్లుతో కలిసి ఆయన పరిశీలించారు. వరి పండించిన రైతులు ఐకెపి కేంద్రాల్లో విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన రైతులకు ఎలాంటి తరుగు లేకుండా నాణ్యమైన వరి ధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ కల్పిస్తుందని అన్నారు. కాంటా పెట్టిన వెంటనే వారం రోజుల్లో రైతు ఖాతాలో నగదు జమవుతుందని ఆయన తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో వరి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మొదట కాంటా అయిన వరి ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించి రైతుల ఖాతాల్లో నగదు జమ అయ్యేటట్లుగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

# నగర సమస్యల పరిష్కారానికి 14న ఆందోళన

**-అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు..**
**నగరాలు, పట్టణాల్లోనూ జాతీయ ఉపాధి పనులు**
**-సిపిఐ నగర సమితి సమావేశంలో జానిమియా**




**ప్రజాపక్షం/ఖమ్మం :** నగర సమస్యల పరిష్కారం కోసం ఈనెల 14న కార్పోరేషన్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించనున్నట్లు సిపిఐ ఖమ్మం నగర కార్యదర్శి ఎస్‌కె జానిమియా తెలిపారు. సిపిఐ నగర స్థాయి జిల్లా కౌన్సిల్ సభ్యుల సమావేశం శనివారం స్థానిక గిరిప్రసాద్ భవన్‌లో పోటు కళావతి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో జానిమియా మాట్లాడుతూ నగరంలో పలు సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆయన అన్నారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పన జరగాల్సి ఉందన్నారు. పట్టణ పేదల కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు పేదల దరి చేరడం లేదన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా పట్టణంలో అర్హులైన పేదలకు మంజూరు చేయాలని జానిమియా డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగ సంక్షోభం కారణంగా గ్రామీణ పేదలు పట్టణాలకు వలస వచ్చి వివిధ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారని వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, నివాస స్థలాలు లేని వారికి నివాస స్థలాలు మంజూరు చేయాలని సిపిఐ డిమాండ్ చేస్తుందన్నారు. రాజీవ్ యువ వికాసం లో భాగంగా బ్యాంకు లావాదేవీలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరేలా చర్యలు తీసుకోవాలన్నారు. డిమాండ్ల సాధనకు వివిధ దశల్లో ఆందోళనలు నిర్వహించనున్నామని ఇందులో భాగంగా ఈనెల 14న ఖమ్మం కార్పోరేషన్ కార్యాలయం ఎదుట ఆందోళనలు నిర్వహిస్తామని జానిమియా తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ ఆందోళన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నగర కార్పొరేటర్ బిజి క్లెమెంట్, కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు, పగడాల మల్లేష్, నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబశివరెడ్డి, జిల్లా సమితి సభ్యులు ఏనుగు గాంధీ, నూనె శశిధర్, నానబాల రామకృష్ణ, తాటి నిర్మల, ఎస్‌కె సైదా, పి. మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాంగణ నియామకాల్లో 16 మంది ఎస్‌బిఐటి విద్యార్థుల ఎంపిక



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రాంగణ నియామకాల్లో ఎస్‌బిఐటి కళాశాలకు చెందిన 16 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ప్రముఖ ఐటి రంగ సంస్థ జెన్ట్రీ ల్యాబ్స్, స్మార్ట్ బ్రైన్స్ గత వారం నిర్వహించిన ప్రాంగణ నియామకాలకు సంబంధించి ఎంపికైన అభ్యర్థులకు శనివారం ఆఫర్స్ లెటర్స్‌ను అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి గుండాల కృష్ణ మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు ప్రపంచ గతిని శాసించే స్థాయిలో ఉందన్నారు. ఐటి రంగ నిపుణులకు మంచి ఆదరణ ఉందని ఎంపికైన విద్యార్థులు నిరంతరం నైపుణ్యాభివృద్ధిచెందాలని ఆయన సూచించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జి. ధాత్రి మాట్లాడుతూ అమెరికా కేంద్రంగా నిర్వహించబడుతున్న జెన్ట్రీ ల్యాబ్స్‌కు తమ విద్యార్థులు ఎంపిక కావడం, హెచ్‌సిఎల్ కోఫోర్జ్ వంటి క్లైంట్స్ కలిగిన స్మార్ట్‌బ్రైన్స్‌లో ఉద్యోగాలు సాధించడం తమకు గర్వకారణమని తెలిపారు. ఇంటర్న్ ఇంజనీర్ డిసి ఆపరేషన్స్, సర్వీస్ డెస్క్ ఇంజనీర్ ఉద్యోగాలకు గాను నిర్వహించిన వివిధ దశల ఎంపికలలో జెన్ట్రీ ల్యాబ్స్ గాను నలుగురు, స్మార్ట్ బ్రైన్స్‌కు 12 మంది ఎంపికైనట్లు తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ జి. రాజ్‌కుమార్ మాట్లాడుతూ ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు శిక్షణ అనంతరం 22 నుండి రూ. 3.6 లక్షల వార్షిక ఆదాయం లభిస్తుందన్నారు. క్వాల్కామ్ వంటి అంతర్జాతీయ సంస్థలకు క్లైంట్‌గా ఉన్న జెన్ట్రీ ల్యాబ్స్‌కు తమ కళాశాల విద్యార్థులను ఎంపిక చేయడం అటానమస్‌గా తమకు తగిన గుర్తింపును తెచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపికలు నిర్వహించిన జెన్ట్రీ ల్యాబ్స్ హెచ్‌ఆర్ పి. నరేంద్ర, కళాశాల అకాడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్‌కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎవివి శివప్రసాద్, జే. రవీంద్రబాబు, శ్రీనివాసరావు, టిపివో ఎన్. సవిత, కో ఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

### సిబిల్ స్కోర్‌తో సంబంధం లేకుండా

# రాజీవ్ యువ వికాస పథకాన్ని అమలు చేయాలి



**ప్రజాపక్షం/ఖమ్మం :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస పథకాన్ని సిబిల్ స్కోర్ తో సంబంధం లేకుండా ఆటో కార్మికులకు వర్తింప చేయాలని ఆటో వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర సమితి సభ్యులు పత్తిపాటి మహేష్ కోరారు. శనివారం జూలూరుపాడులో పాపకొల్లు ఆటో స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన ఆటో కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస పథకాన్ని సిబిల్ స్కోర్ ఆధారంగా అమలు చేయడం వలన ఆటో కార్మికులును ఇబ్బందులకు గురవుతారని, ఇప్పటికే బ్యాంక్ బాధితులుగా మారిన ఎంతో మంది ఆటో కార్మికుల కుటుంబాలు గతంలో తీసుకున్న లోన్లు, వాటికి సంబంధించిన చెల్లింపులు కట్టని కారణంగా వారి సిబిల్ స్కోర్ దెబ్బ తినడం జరిగిందని, ఇప్పుడు అదే సిబిల్ స్కోర్‌ను రాజీవ్ యువ వికాస పథకానికి అర్హతగా మారిస్తే, దాదాపు ఎంతోమంది ఆటో కార్మికుల దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్రీ బస్ వలన ఆటో కార్మికులకు జీవన ఉపాధి కోల్పోయి వారి కుటుంబాలను పోషించుకోలేక, పిల్లల స్కూల్ ఫీజులు కట్టలేక ఏమి చేయాలో తెలియని స్థితిలో ఉన్న ఆటో కార్మికులుకు సిబిల్ స్కోర్ వంటి అడ్డంకులను తొలగించాల్సిన అవసరం ఉందని, రాజీవ్ యువ వికాస పథకం ద్వారా అయినా ఆటో కార్మికులను ఆదుకోవాలని, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు పథకాలలో ఒకటైన మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోయిన ఆటో కార్మికులకు ఈ పథకం ద్వారా అయినా వారి కుటుంబాలు మెరుగుపడే విధంగా రాష్ట్ర కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి నిమ్మటూరి లచ్చయ్య, అడ్డా ప్రెసిడెంట్ పాని గంటి మహేష్, కృష్ణా రమణాయ, శివ వెంకటేశ్వర్లు, సురేష్ పాల్గొన్నారు.

# వెంకటేశ్వరస్వామి ఆలయంలో అన్నదానం

**ప్రజాపక్షం/ మధిర :** మధిర పట్టణం బంజరాకాలనీలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయ 16వ వార్షికోత్సవం సందర్భంగా స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత వారంరోజులుగా 16వ వార్షికోత్సవ ఉత్సవాలను ఆలయ అర్చకులు అనంత శ్రీనివాసచార్యుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. శనివారం చివరిరోజు భక్తులకు మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిసంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్, పాలక మండలి సభ్యులు, పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ విద్యపై అవగాహన




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** విదేశీ విద్యపై పిఆర్‌టియు టిఎస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. శనివారం పిఆర్‌టియు జిల్లా కార్యాలయంలో ఢిల్లీ కెఎన్‌ఎన్, హైదరాబాద్ రాజ్ ఎబ్రాడ్ కన్సల్టెన్సీ వారి సౌజన్యంతో పిఆర్‌టియు టిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. 30 దేశాల్లో విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, వివిధ దేశాల యూనివర్సిటీల్లో ప్రవేశాలు, స్కాలర్‌షిప్ పొందే విధానం, అర్హతలు తదితర విషయాలపై అవగాహన కల్పించారు. విదేశాల్లో విద్యావకాశాలు ఎలా ఉన్నాయి, వీసా ప్రాసెస్, బ్యాంక్ లోన్, వివిధ రకాల వీసాలు, అడ్మిషన్ పొందే విధానం తదితర విషయాలపై విద్యార్థులకు, తల్లి దండ్రులకు అవగాహన కల్పించారు. రాజ్ ఎబ్రాడ్ స్టడీ కన్సల్టెన్సీ అధినేత రాజు చెన్న, రసల్స్ రవి కన్సల్టెన్సీ సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి రంగారావు, విజయ అమృత్‌కుమార్, రాయల నర్సింహారావు, కట్టా శేఖర్‌రావు, జి. సుజాత, గుడిపూడి శ్రీనివాస్, రమేష్, గోపాలకృష్ణ, ప్రభాకరరెడ్డి, సాధు లక్ష్మణ్‌రావు, సీతారామయ్య, పి.కొండలరావు, కొంగర పురుషోత్తం, సాంబశివరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పిచ్చయ్యకు నివాళులర్పించిన మంత్రి తుమ్మల



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు తండ్రి యరగర్ల పిచ్చయ్య మృతిపట్ల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంతాపం వ్యక్తం చేశారు. శనివారం మండల పరిధిలోని వి.వెంకటాయపాలెం గ్రామంలో నిర్వహించిన పిచ్చయ్య దశ దిన కర్మకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరై పిచ్చయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. పిచ్చయ్య ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మానుకొండ రాధాకిషోర్, నాయకులు సాధు రమేష్‌రెడ్డి, కాంగ్రెస్, వివిధ పార్టీల నాయకులు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ కిషోర్, కాపా ఆదినారాయణ, కిలారు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# మెకానిక్ కుటుంబానికి ఆర్థికసాయం



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం కార్పోరేషన్ టూ వీలర్స్ మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో మెకానిక్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. ఖమ్మం నగరంలో టూ వీలర్ మెకానిక్‌గా పని చేస్తున్న మద్దోజు భాస్కర్‌కు ఇటీవల పక్షవాతం వచ్చింది. ఆరు నెలలు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి గురించి తెలుసుకున్న ఖమ్మం కార్పోరేషన్ టూ వీలర్ మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో రూ. 10 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు.శనివారం యూనియన్ అధ్యక్షులు వంగాల కొండలరావు చేతుల మీదుగా రూ. 10వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కొండలరావు మాట్లాడుతూ యూనియన్‌లో ప్రతి ఒక్కరూ సభ్యత్వం పొందాలని తెలిపారు. యూనియన్ ఆధ్వర్యంలో మెకానిక్ సోదరులకు ఎల్లవేళల అండగా నిలుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మాచారి, హమీద్, మురళి, శేషు, వెంకటేష్, నాగులమీరా, సత్యనారాయణ, ఉపేందర్, నరేష్, రామాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లు భట్టివిక్రమార్క దంపతుల వివాహ వార్షికోత్స వేడుకలు



**ప్రజాపక్షం/ మధిర :** మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, నందిని దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా మధిర మండల, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం నాయకులు భట్టి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, పట్టణ అధ్యక్షులు మిరియాల రమణగుప్త, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణరెడ్డి, మండల ఎస్సీసెల్ అధ్యక్షులు దారా బాలరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్, బాణావత్ వెంకటరమణనాయక్, దుంప వెంకటేశ్వరరెడ్డి, చిలువేరు బుచ్చిరామయ్య, కోరంపల్లి చంటి, కర్నాటి రామారావు, పాటిబండ్ల సత్యంబాబు, నిడమనూరు వంశీకృష్ణ పాల్గొన్నారు.

## జాతీయ రక్షణ నిధికి ఎమ్మెల్యే పాయం నెల జీతం విరాళం



**ప్రజాపక్షం/ఖమ్మం :** తమ ప్రాణాలు పణంగాపెట్టి, దేశ సరిహద్దులు కాపాడుతూ, ఉగ్రవాదం నిర్మూలించడంలో విరోచితంగా పోరాడుతున్న భారత సాయుధ దళాలకు మద్దతు ఇస్తూ, భారత సాయుధ బలగాలకు సహకారంగా తన నెల వేతనాన్ని జాతీయ రక్షణ నిధికి విరాళంగా అంద జేస్తున్నట్లు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రకటించారు.

## ఘనంగా శ్రీలక్ష్మీ నర్సింహాస్వామి కళ్యాణ మహోత్సవం



**ప్రజాపక్షం/ఖమ్మం :** మండల పరిధిలోని మీనవోలు గ్రామంలో వేంచేసి యున్న శ్రీ లక్ష్మి నర్సింహాస్వామి వారి ఆలయంలో శనివారం ఆలయ అర్చకులు రాము ఆధ్వర్యం లో శ్రీ లక్ష్మి నర్సింహాస్వామి వారి కళ్యాణ మహోత్సవం వేదపండితుల వేద మంత్రాల నడుమ అంగరంగ వైభవం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు రాము దశ అవతరాల్లో ఒకటైన నర్సింహారస్వామి అవతార విశిష్టతను భక్తులకు వివరించారు. అనంతరం కళ్యాణానికి వచ్చిన భక్తులకు తీర్ధప్రసాదాలు అంద చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## సిపిఐ కార్యకర్తకు కమలాకర్ పరామర్శ



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) జిల్లా ఉపాధ్యక్షుడు ఉసికల రవి తండ్రి సిపిఐ సీనియర్ కార్యకర్త స్వామి పెరాలసిస్‌తో ఖమ్మం నగరంలోని మమత హాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా సమితి సభ్యుడు పుచ్చకాయల కమలాకర్ హాసుపత్రికి వద్దకు వెళ్లి బాధితుడిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందించాల్సిందిగా కోరారు. అలాగే వైద్య సేవలపై సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం భార్య, కుమారులకు అధైర్య పడవద్దని సిపిఐ పార్టీ అండగా ఉంటుందని భరోసాను కల్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు కళింగి మోహన్‌రావు, పల్లె నరసింహారావు, బొప్పి గాంధీ, జంగాల ఉపేందర్, దాసరి సత్యనారాయణ, ఉసిక కోటి(కుమారుడు) ఉన్నారు.

# అవినీతి కంపు కంపు..!

-ఇందిర సౌర గిరి వికాస పథకంలో అంతులేని అవినీతి

-ప్రారంభానికి ముందే కూలిన బోరు..
పనిచేయని మరో బోరు
-రద్దయిన డిప్యూటీ సిఎం పర్యటన





**ప్రజాపక్షం/చంద్రుగొండ:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇదిర గిరి సౌర వికాస పథకంలో అవినీతి కంపు మయంగా మారింది. ప్రారంభానికి ముందే రెండు బోరు బావులు పని చేయక, ప్రారంభ కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పర్యటన రద్దయిం దనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈవిషయంపై వివరాలు ఇలా ఉన్నాయి చంద్రుగొండ మండల పరిధిలోని బెండాలపాడు గ్రామంలో పోడు రైతుల కోసం నూటికి నూరుశాతం సబ్సిడీపై గిరిజన పోడు రైతులను అభివృద్ధి చేయాలనే సదుద్దేశంతో ఇందిర గిరి సౌర వికాస పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా రాష్ట్రంలో తొలి సారి ప్రయోగాత్మకంగా పైలెట్ గ్రామంగా బెండాలపాడును ఎంపిక చేసింది. అందులో ఇద్దరు పోడు రైతులు పద్దం వెంకటేష్, రేసు నరసింహులను ఎంపిక చేసింది. వీరి పోడు భూములను అభివృద్ధి చేయడం కోసం ఒక్కొ రైతుకు ఇందిరమ సౌర గిరి వికాస పథకంలో భాగంగా రూ 6లక్షల రూపాయలను, మొత్తంగా 12లక్షల రూపాయలను ప్రభుత్వం మంజూరి చేసింది. ఆరు లక్షల పథకంలో పోడు రైతుకు బోరు బావి ఏర్పాటు, సోలార్ విద్యుత్ ప్లాంట్, సోలార్ పెన్సింగ్‌ను ఏర్పాటును ఐటిడిఏ భద్రాచలం ఆధ్వర్యం(అధికారుల) పర్యవేక్షణలో జరిగింది. ఈ నెల 10న రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా పథకాన్ని రాష్ట్రంలోనే తొలిసారి ప్రారంభించేందుకు అధికారులు పదిహేను రోజులుగా ఏర్పాట్లు అశ్వారావుపేట ఎంఎల్ఏ జారె ఆదినారాయణ నాయకత్వంలో ఏర్పాట్లు చేశారు. ఇందులో ఐటిడిఏ అధికారుల అవినీతి కారణంగా రెండు బోరు బావుల్లో ఒకటి కూలి పోగా, రెండో బోరు మోటార్ నుండి సాగునీరు రావడం లేదు. దీంతో విషయం కస్తా బయటకు రాకుండా అధికార పార్టీ నాయకులు, జిల్లా అధికారులు డిప్యూటీ సీఎం పర్యటనను గుట్టు చప్పుడు కాకుండా రద్దు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ కారణంగానే డిప్యూటీ సీఎం అశ్వారావుపేట పర్యటనకు వచ్చినా చంద్రుగొండ మండల పర్యటనకు రాకపోవడం గమనించ దగ్గ విషయం. ఇందిర గిరి సౌర వికాస పథకంలో అధికార పార్టీ నేత, జిల్లా అధికారులు పాత్ర ఉందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇందిర గిరి సౌర వికాస పథకంలో జరిగిన అవినీతిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని గిరిజన పోడు రైతులు, మండల రైతులు కోరుకుంటున్నారు.

## రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేపడుతాం



**ప్రజాపక్షం/ఖమ్మం :** రైతాంగ సమస్యల పరిష్కారం కోసం రైతులను సమీకరించి ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తామని తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు దివ్వెల వీరయ్య అన్నారు. ఎర్రుపాలెం మండల పరిధిలోని రేమిడిచర్ల గ్రామంలో రైతు సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు లగడపాటి అప్పారావు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. పాస్ పుస్తకాలు కలిగిన రైతులకు ప్రభుత్వ పథకాలు మంజూరు చేసినట్లు కౌలు రైతులకు పథకాలు మంజూరు చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. భూభారతి చట్టంలో పట్టాదారు కాలంతో పాటు అనుభవందారు కాలం పునరుద్దరణ చేయాలని అన్నారు. మండలంలో అసైన్డ్ భూములు ఇతర భూములు సాగు చేస్తున్న సన్నచిన్నకారు రైతులకు పట్టాదార్ పాస్‌పుస్తకాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నాగార్జునసాగర్ జలాలను మూడవ జోన్ నుండి రెండవ జోన్‌గా మార్చాలని, కట్లేరు ప్రాజెక్టును స్థిరీకరించి సాగు నీరు నిలుపుదల కోసం ప్రాజెక్టులో పేరుకుపోయిన సిల్ట్‌ను తొలగించాలన్నారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం మే 19న నిర్వహించ నున్న మండలస్థాయి రైతాంగ సదస్సును జయప్రదం చేయాలని కోరారు. అనంతరం నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా కొండేపాటి శివయ్య, లగడపాటి అప్పారావులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్‌రావు, కెవిపిఎస్ మండల కార్యదర్శి సగ్గుర్తి సంజీవరావు, కొండేపాటి గురవయ్య, చిన్న నర్సింహారావు, రమేష్, దుర్గారావు, శ్రీను, నాగేశ్వరరావు, రమేష్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి షరతులు లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేయాలి



**ప్రజాపక్షం/ఖమ్మం :** అకాల వర్షాల వల్ల ఐకెపి కేంద్రాల వద్ద తడిచిన వరి ధాన్యం ఎలాంటి షరతులు లేకుండా తక్షణమే కొనుగోలు చేయాలని, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్ డిమాండ్ చేశారు. శనివారం సుజాతనగర్ మండల కేంద్రంలోని రాఘవపురం రోడ్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో తడిచిన వరి ధాన్యాన్ని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల వల్ల ఐకెపి కేంద్రాల వద్ద ఆరబెట్టిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఐకెపి కేంద్రాల వద్ద వర్షాల వల్ల తడచిన ధాన్యాన్ని కల్లాలలో, ప్రభుత్వం బాధ్యత తీసుకొని తడచిన ధాన్యానికి ప్రభుత్వ మద్దతు ధరకు తక్షణమే కొనుగోలు చేయాలన్నారు. ధాన్యంలో తేమ శాతం తాలూ తదితర కారణాలతో కొనుగోలు సంస్థలు కుంటి సాకులు చెబుతూ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకొని, నష్ట నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులు బాధ్యత తీసుకొని జిల్లా వ్యాప్తంగా అకాల వర్షాలకు నష్టపోయిన వరి రైతులు కాయ రాలిపోయిన మామిడి రైతులు, పళ్ళ తోటలు, కూరగాయ తోటలు సాగు చేస్తున్నటు వంటి రైతంగాన్ని ఆదుకుని అన్నదాతకు ఆసరాగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సుజాతనగర్ మండల కార్యదర్శి భూక్య దస్రు జిల్లా సమితి సభ్యులు జక్కుల రాములు, సంయుక్త కార్యదర్శి కుమారి హనుమంతరావు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరి పాపారావు, రైతు సంఘం మండల అధ్యక్షులు మదన్ సింగ్, జిల్లా నాయకులు తాళ్లూరి ధర్మారావు ఏఐటీయూసీ మండల అధ్యక్షులు వీర్ల మల్లేష్, మాజీ ఎంపీటీసీ మూడు గణేష్ , సీపీఐ మండల నాయకులు బొడ్డు కేశవరావు, వీర్ల దుర్గ ప్రసాద్, మేకల వెంకటేష్, గడ్డం రాజేందర్, భూక్యా కృష్ణ రవి, హాతిరం, ఏఐకెఎస్ సిపిఐ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# యమపాశాలను తలపిస్తున్న విద్యుత్ తీగలు..!

-విద్యుదాఘాతానికి బలవుతున్న అమాయకులు
-ఆందోళన చెందుతున్న రైతన్నలు
-నిర్లక్ష్యం అంచున విద్యుత్ సిబ్బంది





**ప్రజాపక్షం/సత్తుపల్లి:** మండలంలోని పలు గ్రామాల్లో, వ్యవసాయ భూముల్లో విద్యుత్ స్థంభాలు ఒరిగి కొన్ని చోట్ల, విద్యుత్ తీగెలు కిందకు వేలాడుతూ యమపాశాలను తలపిస్తున్నాయి. మండలంలోని ప్రతి గ్రామంలో పరిస్థితి ఈ విధంగానే ఉందని అటు ప్రజలు, ఇటు రైతన్నలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తీగెలు వేలాడుతున్నా, స్థంభాలు ఒరిగిన విషయాన్ని పలుమార్లు విద్యుత్‌శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్ళి సరి చేయాలని గ్రామస్తులు, రైతులు వేడుకున్నా స్పందించడం లేదంటున్నారు. పలు చోట్ల పంట పొలాల్లో విద్యుత్ స్తంభాలు పక్కకు ఒరిగిపోయాయి. వ్యవసాయ మోటార్లకు విద్యుత్ సరఫరా అయ్యే తీగలు, బూర్జ లైన్‌కు వెళ్లే విద్యుత్ తీగలు ఒకదానితో ఒకటి రాపిడి జరిగి ప్రమాదకరంగా మారుతున్నాయని రైతులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు అనేకమార్లు విన్నవించినా ఫలితం శూన్యమేనని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్తంభాలు పక్కకు ఒరిగిపోయినా, ప్రమాదకరంగా తీగలు కిందకు వేలాడినా, గాలులకు ఎక్కడైనా స్తంభాలు విరిగిపోయినా అధికారులు మాత్రం స్పందించడంలేదని ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రైతులు దుక్కు దున్నుకోవడం, విత్తనాలు జల్లుకోవటం ప్రారంభించే సమయం ఆసన్నమైందని, ఇటువంటి సమయంలో పొలంలో ఉన్న స్తంభాలు పక్కకు ఒరిగి ఉండడంతో దున్నడానికి ఇబ్బందిగా మారుతున్నాయని, పొలంలో పని చేయాలంటే బిక్కు బిక్కుమంటూ చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా సుమారు 3 నుండి 6 అడుగుల ఎత్తులో తీగెలు వేలాడుతుంటే పనులు ఎలా చేయగలుగుతామని రైతన్నలు ప్రశ్నిస్తున్నారు. పొలం పనులకు వెళ్లాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని, ఎన్నిసార్లు విషయాన్ని తెలిపినా ఆ శాఖ సిబ్బంది పెడచెవిన పెడుతున్నారని, పైసలు పడితే కానీ పనులు జరగవనే అపవాదును ఆ శాఖ సిబ్బందిపై ఉందని, పరిస్థితిలను బట్టి చూస్తుంటే ఇదే మాదిరి కనిపిస్తుందని రైతన్నలు ఆరోపిస్తున్నారు. గతంలో మండల పరిధిలోని రేగండ్లపాడు గ్రామంలో పొలంలో విద్యుత్ స్తంభం ఒరగడం, దుక్కి దున్నుతున్న ట్రాక్టర్ స్తంభానికి తగిలి, స్తంభం విరిగి మీద పడి గాయాలవ్వడంతోపాటు, విద్యుత్ షాక్ తగిలి ఓ డ్రైవర్ మృతి చెందగా, నాలుగు రోజుల క్రితం వ్యవసాయ క్షేత్రంలో కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలు తగిలి ఓ అవివాహిత మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. విద్యుత్ శాఖ సిబ్బంది నిర్లక్ష్యంతో వరుస ప్రమాదాలు జరిగి మరణాలు సంభవిస్తున్నా, ఆ శాఖ అధికారులలో ఉలుకు, పలుకు ఉండడం లేదని, ఇప్పటికైనా విద్యుత్ శాఖలోని ఉన్నతాధికారులు స్పందించి, కిందిస్థాయి సిబ్బంది చేస్తున్న తప్పిదాలపై విచారణ చేసి, కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, వ్యవసాయ క్షేత్రాల్లో యమపాశాలుగా వేలాడుతున్న తీగలను గుర్తించి సత్వరమే పనులు ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు.

# సీఆర్పీలపై పని భారం

-అపార్, యూడైస్,
ఓఎస్సీ సర్వేతో పాటు అన్ని పనులు వాళ్లకే
-ఏండ్లుగా చాలీచాలని జీతమే
-ఉన్నత చదువులు చదివినా ఫోర్త్ క్లాస్ ఎంప్లాయ్ పనులు



**ప్రజాపక్షం/కారేపల్లి:** ప్రభుత్వ విద్యా వ్యవస్థను పటిష్టపరచడంలో కీలకంగా వ్యవహరిస్తున్న కస్టర్ రిసోర్స్ పర్సన్స్ పని భారంతో సంతమతమవుతున్నారు. కస్టర్లలో సీఆర్పీలు పని చేస్తున్నారు. అయితే రోజు రోజుకూ పెరుగుతున్న పని వల్ల తాము కుంగిపోతున్నామని, అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామంటున్నారు. బీఈడీ పూర్తి చేసిటెట్ పాసైన తమతో సర్వేలు, అపార్ లాంటి పనులే కాకుండా ఫోర్త్ క్లాస్ ఎంప్లాయీస్ చేసే వర్క్స్ కూడా చేయిస్తున్నారని వాపోతున్నారు. ప్రభుత్వం స్కూళ్లకు సంబంధించి ఏ స్కీము తీసుకొచ్చినా అమలు బాధ్యత తమపైనే ఉంటుందని, పని చేయడానికి ఇబ్బంది లేదని, కానీ ఓవర్ భారం వల్ల ఇబ్బందులు పడుతున్నామంటున్నారు. చాలా స్కూళ్లలో ఫోర్త్ క్లాస్ ఎంపాయ్స్ చేసే పనులను కూడా తమతో చేయిస్తున్నారని వాపోతున్నారు. సమగ్ర శిక్షలో కాంట్రాక్ట్ ఉద్యోగులుగా కొనసాగుతున్నతాము, ఏండ్లుగా చాలీచాలని జీతంతో కుటుంబాలను నెట్టుకొస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఒక్కటా....రెండా....**

సీఆర్పీలు, హెచ్ఎంలు, విద్యా శాఖ అధికారులకు వారధులగా వ్యవహరిస్తారు ప్రభుత్వ ప్రోగ్రామ్‌ను ప్రతి సూల్లో ఇంప్లిమెంట్ చేసేలా చూస్తారు. స్కూళ్లు మొదలూనప్పటి నుండి యూనిఫామ్స్, బుక్స్ పంపిణీ, ఔట్ ఆఫ్ స్కూల్ చిల్డ్రన్ సర్వేలు, డేటా ఎంట్రీ ఇలా ఏమున్నా సిఆర్‌పి చేయాల్సి ఉంటుంది. విద్యార్థుల జిపి ఈపీలు అప్డేట్ చేయించడం, స్టూడెంట్స్ అపార్ ఐడీ జనరేట్ చేయడం వంటివి చేయాలి. సర్కారు స్కూల్‌లతో పాటు ప్రైవేటు, ఎయిడెడ్, ఇంటర్మీడియట్ కాలేజీలను విజిట్ చేసి అపార్ ఐడీ ఎలా జనరేట్ చేయాలో వివరించారు. ఎఫ్ ఆర్ఎస్(ఫేషియల్ రికగ్నైజేషన్సిస్టమ్) అటెండెన్స్ విషయంలో టెక్నికల్ ప్రాబ్లమ్స్ వస్తే సాలు చేయాలి. ప్రతి రోజు స్కూల్ వైజ్, క్లాస్ వైజ్ ఎఫ్ ఆర్ఎస్ అటెండెన్స్ పర్సంటేజ్ చూసి స్కూల్స్‌కి కాల్ చేసి చెప్పడంతో పాటు, లాంగ్ అబ్సెంటీస్ పిల్లల తల్లిదండ్రులకు ఫోన్ చేసి పిల్లలను రెగ్యులర్‌గా స్కూల్స్‌కి పంపించాలని చెప్పాలి. క్లస్టర్ పరిధిలో ప్రతి రోజు తప్పని సరిగా ఒక స్కూల్‌ను విజిట్ చేసి, ఆ రోజు ఆ స్కూల్‌లో టీచర్లు ఎంత మంది, అటెండ్ అయ్యారో డేటా కలెక్ట్ చేసుకోవాలి. డోర్ టు డోరే ఓఎస్సీ సర్వే నిర్వహించి బడి బయట పిల్లలను బడిలో చేర్పించాలి. టీచర్లు లాంగ్ లీవ్స్ ఉంటే, వారి స్థానంలో పిల్లలకు పాఠాలు చెప్పాలి. ప్రతి నెలా కాంప్లెక్స్ మీటింగులు, పేరెంట్స్ మీటింగులు నిర్వహించాల్సింది కూడా సీఆర్పీలే. దీంతో పని భాగం ఎక్కువై సంతమవమవుతున్నారు. తమపై పని భారం తగ్గించాలని, శాలరీ పెంచాలని, ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నారు.

## ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలి




**ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి:** అన్నపురెడ్డిపల్లి మండలంలో ఉన్నటువంటి పెద్దరెడ్డిగూడెం గ్రామంలో ఆపరేషన్ సింధూర్‌కు సంఘీభావంగా ఉన్నత పాఠశాల స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో విద్యార్థులు గ్రామ ప్రజలు ర్యాలీ, మాక్ డ్రిల్ నిర్వహించారు. పెద్దిరెడ్డిగూడెం పాఠశాల నుండి ప్రధాన సెంటర్ వరకు ర్యాలీ, మాక్ డ్రిల్‌లో భారత్ స్కౌట్స్, గౌడ్స్ సభ్యులు, ఉపాధ్యా యులు, గ్రామస్తులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. జాతీయ జెండాలు పట్టుకొని, సైన్యానికి సంఘీభావంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వ హించారు. ఈసందర్భంగా మండల విద్యాధికారి ఉండేటి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా మన భారత సైన్యానికి ఎర్రగుంట గ్రామ ప్రజల తమ మద్దతును తెలియజేశారు. సీనియర్ గైడ్ కెప్టెన్, లీడర్ ట్రైనర్, కమీషనర్ భారత మాత యుద్ధం, లేదా ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు ఎలా ప్రథమ చికిత్స చేయాలో వివరించారు. యుద్ధ సమయంలో ఎలాంటి జాగ్రత్తలు వహించాలో విద్యార్థులకు ప్రజలకు తెలియజేశారు. ఎర్రగుంట ప్రధాన సెంటర్‌లో సైన్యంలో ఆశులు బాసిన సైనికులకు, ఇటీవల మరణించిన జవాన్ మురళి నాయక్‌కు, సచిన్ యాదవ్‌రావు వనాంజెకు నివాళులర్పిస్తూ రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈకార్యక్రమంలో గ్రామస్తుల వేముల రమణ, వేముల నరేష్, కృష్ణ, దస్తగిరి, ఉపాధ్యాయులు శంకర్ మహదేవన్, గంగాధర్, బాబురావు, మీరా సాహెబ్, రాజ్యలక్ష్మి, ఫిజికల్ డైరెక్టర్ జయరాం, గైడ్ కెప్టెన్ శాంతకుమారి, స్కౌట్ మాస్టర్ వెంకటేశ్వరరావు, ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి టాపర్ విద్యార్థులను అభినందించిన డైరెక్టర్



**ప్రజాపక్షం/కొత్తగూడం టౌన్ :** సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాల కొత్తగూడెంలో చదువుతూ టాపర్ గా, నిలిచిన ఐదుగురు పదవ తరగతి విద్యార్థులను సింగరేణి డైరెక్టర్ పిఏ డబ్ల్యూ , సొసైటీ అధ్యక్షులు కె.వెంకటేశ్వర్లు అభినందించారు. ఈ సందర్భంగా సింగరేణి 9 స్కూల్లో ఎస్ఎస్‌సి చదివిన 500 మంది విద్యార్థులలో, 53 మంది విద్యార్థులకి 500 పైగా మార్కులు సాధించారు.అని సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి జి.శ్రీనివాస్ వివరించారు. కుమారి కె.అష్మిత ఎస్ఈసి2 సింగరేణి పాఠశాలలో అన్ని పాఠశాలల్లో కల్లా అత్యధిక మార్కు సాధించి మొదటి స్థానంలో నిలిచింది అని తెలియచేశారు. కొత్తగూడెం పాఠశాల విద్యార్థులలో ఎస్‌కె.ఆలియా తస్వీర్, సనా, విశాల్, యువన్ వర్ధన్ విద్యార్థులను అభినందించారు. వారి ఉన్నత చదువులు మంచిగా సాగాలని ఆశీర్వదించడం జరిగింది. రాబోయే 20252026 ఎకడమిక్ సంవత్సరంలో సింగరేణి పాఠశాలలో అత్యుత్తమ ఫలితములు సాధించాలని అందుకు ప్రణాళిక చేయాలని డైరెక్టర్ పిఏ డబ్ల్యూ SCES సెక్రెటరీ ని ఆదేశించడం జరిగింది. పాఠశాలల్లోని బోధన సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సింగరేణి పాఠశాలలో అత్యుత్తమ విద్య అందించాలని కోరడం జరిగింది. యాజమాన్యం తరుపున సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అని మన సిఎండి విద్యకు అత్యుత్తమ ప్రాధాన్యం ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి జి.శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి కే.సునీల్ కుమార్, ఎస్‌ఓ టూ డైరెక్టర్ పిఏ డబ్ల్యూ సుశీల్ కుమార్, సింగరేణి కొత్తగూడెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సాయి సుజాత, సీనియర్ ఉపాధ్యాయుడు డి.ప్రతాప్ పూల్ సింగ్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఖగోళశాస్త్రంపై అవగాహన

**ప్రజాపక్షం/చర్ల :** స్థానిక గురుదేవ్ విద్యాలయంలో విద్యార్థులకు వేసవి సెలవుల్లో ఖగోళ శాస్త్రంపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ మేరకు యూనివర్సిటి ఆఫ్ అరిజోనా(అమెరికా)కు చెందిన శ్రీకాంత్ పంజాల గత మూడు రోజులుగా వర్క్‌షాపు నిర్వహించారు. ఈ మేరకు విద్యార్థులకు ఆధునిక టెలీస్కోప్ ద్వారా అద్భుతాలు పరిచయం చేశారు. మూన్‌మ్యాపింగ్, విశ్వంపుట్టుక, గ్రహాల గమనం, స్పేస్ మిషన్లపై సమగ్ర విశ్లేషణ చేశారు. అదే విధంగా చంద్రున్ని టెలీస్కోప్ ద్వారా విద్యార్థులకు చూపించారు. గురుగ్రహం గమనాన్ని వీక్షింపచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిధిగా విచ్చేసిన సిఐ రాజువర్మతో పాటు ఎస్సై నర్సిరెడ్డి ఇంతమంచి కార్యక్రమాన్ని చర్ల ప్రాంతంలో ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో సృజనాత్మకశక్తి పెంపుందడానికి ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులకు అవగాహన కల్పించిన శ్రీకాంత్ పంజాల ను సిఐ,ఎస్సైలతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హెచ్‌జివి ప్రసాద్, అకడమిక్‌కో ఆర్డినేటర్ సుబ్రహ్మణ్యం,శ్రీనివాస్, ఉపాధ్యాయ బృంధం సత్కరించారు.

## అమ్మకు కానుకగా హెచ్‌పివి వ్యాక్సిన్ ఇద్దాం



**ప్రజాపక్షం/భద్రాచలం :** నేటి మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకుని మాతృ మూర్తులకు హెచ్‌పివి వ్యాక్సిన్‌లు ఇప్పిద్దామని ప్రముఖ గైనకాలజిస్టు డా.జయభారతి అన్నారు. ఈ మేరకు ఆమె శనివారం "ప్రజాపక్షం" తో మాట్లాడుతూ మే నెల రెండో ఆదివారం ప్రతీ ఏటా జరుపుకునే మాతృదినోత్సవం నాడు తల్లులకు పిల్లలు పువ్వులు, బహుమతులు, వస్త్రాలు ఇవ్వడం పరిపాటి అని, కానీ నేటి పరిస్థితుల్లో వారు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు హెచ్‌పివి డిఎన్ఏ పరీక్షలు చేయించి గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (సర్వేకల్ క్యాన్సర్)కాపాడుదాం అని చెప్పారు. ఇప్పటికే ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇరకమైన సూచన చేసిందని, మన దేశంలో చాలా మంది మహిళల్లో గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ భారిన పడుతున్నారని పలు అధ్యాయనాల్లో తేలిందన్నారు. దీనిని ముందే అరికట్టేందుకు 9 నుండి 14 సం. వయస్సు గల అమ్మాయిలు, అబ్బాయిలకు రెండు డోసుల హెచ్‌పివి వ్యాక్సిన్ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంపై ఇప్పటికే అఖిలభారత గైనకాలజిస్టుల ఫెడరేషన్ పిలుపునిచ్చిందని చెప్పారు. ఈ వ్యాక్సిన్ వేసుకోవడం ద్వారా ప్రాణాంతక వ్యాధినుండి భావితరం భయటపడుతుందని చెప్పారు.

# ప్రభుత్వ ఫలాలు పేదల దరి చేరాలి



**- నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు**
**- ఉప ముఖ్యమంత్రి భట్టి**

ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు ప్రతీ పేదవారిదరికి చేరాలని, సంక్షేమ పథకాలు చేరవేయడంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తప్పవని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. జిల్లాలోని అశ్వరావుపేట నియోజకర్గంలో సుమారు 37.67 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న 33 కెవి విద్యుత్ ఉపకేంద్రానికి శంకుస్థాపన చేసిన అనంతరం జిల్లా అధికారులతో రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణశా ఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపి రామసహాయం రఘురామ రెడ్డి, ఎంఎల్‌ఏలు జారే ఆదినారాయణ, డా.తెల్లం వెంకట్రావు, రామ్ దాస్ నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటిడిఏ పిఓ బి.రాహు ల్‌తో కలిసి భట్టి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు కమలాపురం సబ్, అంకంపాలెంలో 130కేవి సబ్ స్టేషన్ కూడా మంజూరు చేస్తే నియోజకవర్గ వ్యాప్తంగా విద్యుత్‌కు ఎటువంటి అంతరాయం లేకుండా ఉంటుందని వివరించారు. దానికి గానూ భట్టి స్పందిస్తూ వెంటనే ఏర్పాటుకు కావాల్సిన చర్యలు చేపట్టా లని, అశ్వారావుపేట నియోజకవర్గంలో డివిజన్ విద్యుత్ శాఖ కార్యా లయం ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని సిఎండిని ఆదేశిం చారు. గిరిజనులు అధికంగా నివశించే అశ్వరావుపేట నియోజకవర్గం అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథ కాలు అర్హుల దరిచేరాలని, ఇందుకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయా లని సూచించారు. ఇది ప్రజాప్రభుత్వం అని, ప్రజలకు ఇచ్చిన హామీ లను నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగుల సమస్య లను కూడా పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, ప్రభుత్వం, అధికారులు కలిసి పనిచేస్తేనే పాలనకు అర్థం ఉంటుంద న్నారు. బలంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా తెలంగాణ ఉందని, నేడు దేశం మొత్తం మనవైపే చూస్తోందన్నారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడి 16 మాసాలు అయ్యిందని, తానీ అధికారులు ఇంకా ప్రభుత్వాలోచ నకు అనుగుణంగా పనిచేయడం లేదన్నారు. అభివృద్ధిలో అధికారులు భాగస్వామ్యులు కావాలన్నారు. నూతనంగా మంజూరైన పనులు సీజ న్‌లో పూర్తి చేసి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని, ఇరిగేషన్ పనులు ఈ సీజన్‌లోనే పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేయాల న్నారు. రానున్న వర్షాకాలంలో గిరిజన ప్రాంతాల్లో వైద్యసేవలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో మౌళిక సదుపా యాల కల్పనకు పంచాయితీరాజ్, ఆర్అండ్‌బి, ఐటిడిఏ శాఖలు సమ న్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సన్నబియ్యం పథకం అమల్లో భాగంగా ఇప్పటికే అర్హులందరికీ అందుతున్నాయని, కొత్తరేషన్ కార్డులు కూడా మంజూరు చేసి వారికి కూడా అందిస్తామని చెప్పారు. రాజీవ్ యువ వికాసంలో భాగంగా నియోజకవర్గంలో 4500 మందికి ఒక్కొక్కరికి రూ.5 లక్షలు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవా లని ఆదేశించారు. నియోజకవర్గాభివృద్ధి కోసం అధికారులు స్థానిక ఎంఎల్‌ఏ సూచనలు తీసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అమర వీరుడు మురళీ నాయక్‌కు ఘన నివాళి



**- ఆయన కుటుంబానికి అండగా నిలవాల్సిన బాధ్యత మనదే : రావులపల్లి రవికుమార్**
**- సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి**

ప్రజాపక్షం/భద్రాచలం : భారత్‌పాకిస్థాన్ యుద్ధంలో దేశరక్షణ కోసం ప్రాణాలను సైతం తృణప్రాయంగా లెక్కకట్టి శత్రుమూకలకు ధీటుగా సమాధానం ఇస్తూ తన ప్రాణాలను అర్పించిన దేశసైనికుడు మురళీనా యక్ అని, ఆయన కుటుంబానికి మనమంతా అండగా నిలవాల్సిన అవసరం ఉందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికు మార్ అన్నారు. ఈ మేరకు శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో సిపిఐ పట్టణసమితి ఆధ్వర్యంలో మురళీ నాయక్ చిత్రపటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా రవి మాట్లా డుతూ దాయదులతో పోరు మనకు ఈ నాటిది కాదని, భారత స్వతం త్రానికి ముందునుండే వారితో సమస్య ఉందన్నారు. తొలినాళ్ళ నుండి కూడా వారు సరిహద్దు సమస్యలను సృష్టిస్తూ దేశరక్షణ, సమగ్రతను దెబ్బతీసే వారని చెప్పారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్, ఎందరో తీవ్ర వాదులకు ఆశ్రయాలను ఇచ్చిందని చెప్పారు. జమ్మూకా శ్మీర్ పహల్గామ్‌లో వేసవి విడిదికి వెళ్లిన పర్యాటకులపై విచక్షణ రహి తంగా కాల్పులు జరిపి 26 మంది భారతీయులను పొట్టనపెట్టుకున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితిల్లో వారికి తగిన గుణం పాఠం చెప్పేందుకు భారత ప్రభుత్వ ప్రతీకార చర్యలకు పూనుకుంది. భారతభూభాగంలో యుద్ధ విమానాలతో విరుచుకు పడుతుంటే వాటిని సమర్ధవంతంగా తిప్పికొడుతూ వారి పాక్ రాకెట్లను మన భారత సైని కులు నేలకూల్చారని చెప్పారు. మాటిమాటికి కవ్వింపుచర్యలకు పాల్ప డుతూ దేశసరిహద్దుల్లో హింసాత్మక సంఘటనలను సృష్టిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నం చేస్తుంటే మన సైనికులు తగిన రీతిలో స్పందిస్తున్నారని అన్నారు. ఇలాంటి యుద్ధ వాతావరణంలో మురళీ నాయక్ తన ప్రాణాలను భరతమాత ఒడిలో పెట్టారని, ఆయన నిజమైన దేశభక్తుడని చెప్పారు. ఇలాంటి వారి కుటుంబానికి దేశప్ర జలు అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వాతాడి దుర్గారావు, మారెడ్డి శివాజీ,ఎస్‌విఎస్ నాయుడు,మహేష్, శ్రీనివాస్, రామారావు, చంటి,శోభన్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్‌కు సంఘీభావంగా ర్యాలీ





ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌కు సంఘీభావంగా ఖమ్మం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. శనివారం ఖమ్మం కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ ఆధ్వర్యంలో నగరంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం బైపాస్ రోడ్డులో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఉగ్రవాదులు జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. పాకిస్తాన్ కవ్వింపు చర్యలకు పాల్పడడంతో ఇండియన్ ఆర్మీ ఆపరేషన్ సింధూర్ పేరుతో చేపడుతున్న యుద్ధానికి ప్రజలంతా సంఘీభావం తెలపాల న్నారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాక్ వంటి దేశాలకు ఇటు వంటి దాడులు గుణపాఠం కావాలని ఆమె తెలిపారు. బోర్డర్‌లో యు ద్ధం చేస్తున్న సైనికులంతా క్షేమంగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం యుద్ధంలో మరణించిన సైనికులకు, దాడిలో మృతిచెందిన మృతులకు నివాళులర్పించారు. మేయర్, కార్పొరేటర్లు ఒక నెల వేత నాన్ని ఆర్మీ జవాన్లకు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమాజోహారా, కార్పొరేటర్లు బిజి క్లెమెంట్, కర్నాటి కృష్ణ, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, దండా జ్యోతిరెడ్డి, చామకూరి వెంకట నారాయణ, పైడిపల్లి రోహిణి, పాకాలపాటి విజయనిర్మల, చిరుమా మిళ్ల లక్ష్మి, సరిపూడి రమాదేవి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి

ప్రజాపక్షం/భద్రాచలం : నియోజకవర్గంలో ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని బిఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ బాధ్యులు మానె రామకృష్ణ అన్నారు. స్థానిక ఎంఎల్‌ఏ తన అనుచరులు నియోజకవర్గంలోని అన్నిమండలాల్లో వారి స్వార్థ ప్రయోజ నాల కోసం లిస్టులు తయారు చేసే ఆ లిస్టులనే అధికారులు ఆమోదించేలా ఒత్తిడి తెస్తున్నారని అన్నారు. ఇది మంచిపద్ధతి కాదని, ఎల్1,2,3 అనే తారతమ్యం లేకుండా అర్హులైన ప్రతీ పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని మానె డిమాండ్ చేశారు. ఈవిషయంలో నియోజకవర్గ వ్యాప్తంగా పర్యవేక్షిస్తామని, అవకతవకలు జరిగినట్లే తేలితే ఎంతటి వారినైనా ఉపేక్షించేదే లేదన్నారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తామని అవసరాన్ని బట్టి న్యాయస్థా నాలను కూడా ఆశ్రయిస్తామని హెచ్చరించారు. మొన్నటికి మొన్న గృహనిర్మాణశాఖామంత్రి పొంగులేటి పర్యటనలో ఇందిరమ్మ ఇళ్ల వ్యవారంపై నిరసన వ్యక్తమైందని, మరోసారి సర్వే చేసి నిజమైన పేదలకు ఇందిరమ్మ గృహాలు వచ్చేలా చూడాలని డిమాండ్ చేశారు.

# సింగరేణి ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన ఎంపి



ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ : శని వారం ఖమ్మం పార్లమెంటు సభ్యుడు ఎంపి రామసహాయం రఘురామి రెడ్డి కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయమును సందర్శించారు. అనంతరం డైరక్టర్ ఈ ఎండి సత్య నారాయణ రావు డైరక్టర్పా పిపి కే.వెంకటేశ్వర్లు పుష్పగుచ్చం తో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రామసహాయం రఘురామి రెడ్డి డైర క్టర్ పిపి కే.వెంకటేశ్వర్లు నూతన బొగ్గు గనుల ప్రారంభం, సింగరేణి ప్రధాన ఆసుపత్రి నందు సరిపడా డాక్టర్ల నియామకం, ఉద్యోగులకు కావలసిన ఇతర సౌకర్యాల కల్పనపై సింగరేణి సిఎ స్ఆర్ నిధుల ద్వారా సమీప గ్రామాలలో చేసే రోడ్లు, లైటింగ్ ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. అదే విధంగా యజమాన్యం చేపట్టిన వివిధ సంక్షేమ కార్యక్రమాల గురించి డైర క్టర్ పిపి కే.వెంకటేశ్వర్లు ఖమ్మం నియోజకవర్గ ఎంపి రామసహాయం రఘురామి రెడ్డికి వివరిం చారు. ఈ కార్యక్రమం లో డి.సత్యనారాయణ రావు ప్రాతినిధ్య సంఘం ఐఎన్‌టియూసి సీని యర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్, జిఎంపర్సనల్ ఐఆర్ పిఎం కవితా నాయుడు, జిఎం పర్స నల్ వెల్ఫేర్ సిఎస్ఆర్ జివి.కిరణ్ కుమార్, జిఎంసెక్యూరిటీ సిహెచ్.లక్ష్మినారాయణ, ఐఎన్‌టి యూసి వైస్ ప్రెసిడెంట్ లు పీతాంబర రావు, ఎండి.రజాక్, ఇతర అధికారులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# పాకిస్తాన్ కవ్వింపు చర్యలకు నిరసనగా జర్నలిస్టుల ర్యాలీ



ప్రజాపక్షం/ఖమ్మం : పాకిస్తాన్ కవ్వింపు చర్యలకు నిరసనగా జర్నలిస్టులు పట్ట ణంలో శనివారం జాతీయప తాకంతో ద్విచక్రవాహనా లతో ర్యాలీ నిర్వహించారు. పెహల్గాంలో పర్యాటకులపై పాకిస్తాన్ ఉగ్రమూకలు చేసిన దాడులకు ఆపరేషన్ సింధూర్ పేరిట పాకిస్తాన్‌లో ఉగ్రవాదుల అంతమే లక్ష్యంగా భారత్ వ్యవహరిస్తుంటే పాకిస్తాన్ తమ కుటిలబుద్ధితో దేశంలోని పలు రాష్ట్రాల్లోని కీలక ప్రాంతాల్లో డ్రోన్లతో కవ్వింపు చర్యలకు పాల్పడుతోందన్నారు. పాకిస్తాన్ తీరును నిరసిస్తూ నినాదాలు చేస్తూ పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. జర్నలిస్టుల ర్యాలీకి సీఐ బత్తుల సత్యనారాయణ, పోలీసు సిబ్బంది సంఘీభావం తెలిపారు. పాకిస్తాన్ ఉగ్రదాడిలో అమరులైన భారత జవాన్లకు, మృతుల ఆత్మకు శాంతి కలగాలంటూ నినదించారు. పాక్‌చేస్తున్న కుట్రలను ప్రపంచదేశాలు గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఇల్లెందుల నాగేశ్వరరావు, శ్రీకాంత్, వీర మోహన్, మాదాసు నర్సింహారావు, షాలీమార్ శ్రీను, ముత్యం, కుమార్, రెడ్డి పాల్గొన్నారు.

# మ్యాన్‌పవర్ కావాలని ఎఐటియుసి వినతి





ప్రజాపక్షం/ఖమ్మం : సీహెచ్‌పీలో మ్యాన్‌పవర్ కావా లని ఎఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శని వారం సీహెచ్‌పీ ఇంఛార్జి డీవై జీఎం క్రిష్టఫర్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా శాఖ కార్యదర్శి మహమ్మద్ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ..సీహెచ్‌పీలో జనరల్ అసిస్టెంట్, క్లర్క్ సిబ్బంది కొరతతో ప్రతీ రోజూ రెండు రేకులు బొగ్గు రవాణా జరుగుతున్న క్రమంలో రేక్ తనిఖీ, డంపింగ్‌లో ఇబ్బందులు తలె త్తుతున్నాయని, క్లర్క్ కొరతతో జనరల్ అసిస్టెంట్‌లనే వేబ్రిడ్జిలో విధులు నిర్వహిస్తున్నారని మ్యాన్‌పవర్ కొరతతోనే ఎదురవుతున్న ఇబ్బందులు నివారించడానికి వివిధ విభాగాల సిబ్బం దిని భర్తీ చేయాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌పీ పిట్ సహాయ కార్యదర్శి మహమ్మద్ యాకూబ్, వజ్రాల అప్పిరెడ్డి, సంతోష్‌కుమార్, రాజలింగం, కుమారి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి మత్తుకు బానిస అవుతున్న వైరా యువత



**-బ్రాహ్మణపల్లి కేంద్రంగానే గంజాయి విక్రయాలు..?**
**-వైరా, తల్లాడ మండలాల్లో గంజాయి ప్రభావం**
**-15 మందిని ఇప్పటికే పట్టుకున్న పోలీసులు**
**-అయినా ఆగని గంజాయి విక్రయాలు**

**ప్రజాపక్షం/వైరా:** మత్తుకు బానిసై యువత జీవితాన్ని ఆగం చేసుకుంటున్నారు. అతి చిన్న వయసులోనే గంజాయికి అలవాటు పడుతూ భవిష్యత్తునే నాశనం చేసుకుంటున్నారు. ఇప్పటికే వైరాలో సుమారు 15మందిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నట్లు సమాచారం. వైరాలో కొన్ని ప్రాంతాలను అడ్డాగా చేసుకొని గంజాయి విక్రయాలు జరుపుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఇప్పటికే ఆ స్థావరాలపై పోలీసులు నిఘా ఏర్పాటు చేశారు. గడిచిన రెండు, మూడు రోజుల్లో ఆరుగురిని పోలీసులు పట్టుకున్నట్లు సమాచారం. వైరా బస్టాండ్ వెనక భాగంలో తల్లాడకి చెందిన ఇద్దరు వ్యక్తులను, శాంతినగర్ ప్రాంతంలో మరో ఇద్దరు వ్యక్తులను, వైరా గాంధిచౌక్ ప్రాంతంలో ఇద్దరు వ్యక్తులను పోలీసులు పట్టుకొని విచారిస్తున్నట్లు సమాచారం. అసలు వైరాకి గంజాయి ఎక్కడి నుంచి సరఫరా అవుతుంది. ఎవరెవరు ఎక్కడెక్కడ గంజాయి స్థావరాలను ఏర్పాటు చేసుకున్నారు. అసలు గంజాయి విక్రయనికి పునాది వేస్తుంది ఎవరు? వారి వెనుక నుండి నడిపిస్తున్న ఆ వ్యక్తి ఎవరు అనే దానిపై లోతుగా విచారిస్తే వాస్తవాలు బయటకు వచ్చే పరిస్థితి కనిపిస్తుంది. ఇప్పటికే ఎంతోమంది యువత వారి భవిష్యత్తు ఆగం చేసుకుంటూ తల్లిదండ్రులకు తీవ్ర ఇబ్బంది గురిచేస్తున్నారు. మత్తులో ఏం చేస్తున్నారు అనేది కూడా అర్థం కావట్లేదు. వైరా బస్టాండ్ ఆవరణలో పెద్ద ఎత్తున యువత ఉదయం సాయంత్రం పూట సంచరిస్తూ ద్విచక్ర వాహనాలపై చెక్కరలు కొడుతూ మత్తులో అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు. శాంతినగర్ అయ్యప్ప స్వామి ఆలయం ఎదురుగా ఉన్న ఖాళీ వెంచర్లలో చెట్ల క్రింద పట్టుమని 15 సంవత్సరాలు నిండనియువత గంజాయికి అలవాటు పడుతున్నారని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. అసలు ఈ గంజాయి నియంత్రణపై పెద్ద ఎత్తున నిఘా ఏర్పాటు చేస్తే వాస్తవాలు పూర్తిస్థాయిలో బయటకు వస్తాయి. గంజాయి విక్రయాలకు వైరాలో బ్రాహ్మణపల్లి ప్రధాన కేంంద్రంగా ఉందనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ బ్రాహ్మణపల్లి చెందిన ఎంతో మందియువత గంజాయికి అలవాటు పడుతూ తోటి వారిని కూడా మత్తుకు అలవాటు పడుతూ తోటి వారిని కూడా మత్తుకు అలవాటు చేస్తున్నరని ఆరోపణలు లేకపోలేదు. ఇప్పటికే పోలీస్ వ్యవస్థ పెద్ద ఎత్తున నిఘా ఏర్పాటు చేసినప్పటికి అయినా కూడా గంజాయి విక్రయాలు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రతిరోజు ఏదో ఒక ప్రాంతంలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఇటీవల కాలంలో గంజాయి కొడుతున్న యువతను అదుపులోకి తీసుకుంటున్నారు. ద్విచక్ర వాహనాలపై వైరాకి గంజాయి తీసుకొస్తున్నారని ప్రచారం జరుగుతుంది. స్మశానవాటికలో ఊరి చివర నిశ్శబ్ద ప్రాంతాలతో పాటు పలు ప్రాంతాలను ఎంచుకొని ఐదు నుంచి పది మంది యువత ఒకే చోట కలిసి మత్తుకి బానిస అవుతున్నారు. ఇలాంటి మత్తు యువతను చిత్తుచేయడంతో పాటు వారి బంగారు భవిష్యత్తును కూడా పాడుచేస్తుంది.తల్లిదండ్రులు ముఖ్యంగా పిల్లలపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తమ పిల్లలు ఏం చేస్తున్నారు. ఎటు పోయి వస్తున్నారు. ఎందుకు మత్తుగా ఉంటున్నారైనా దానిపై తల్లిదండ్రులు పూర్తిస్థాయిలో దృష్టి సారించకపోతే పిల్లల భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారిపోయే ప్రమాదం ఉంది. ప్రతి తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన ఎప్పటికప్పుడు గమనించి వాఉ ఎటు వెళుతున్నారు. ఎవరెవరని కలుస్తున్నారు. ఏం చేస్తున్నారైనా దానిపై దృష్టి సారించడం ఎంతో అవసరం. వైరా అంటే గంజాయి విక్రయాల్లో బ్రాహ్మణపల్లి ప్రాంతంలో ఉందనే మాటలో జోరుగా వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా గంజాయి నిర్మూలన కోసంప్రజలు స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు వచ్చి ఎక్కడైనా అనుమానస్పదంగా వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించి గంజాయి నిర్మూలన కోసం కృషి చేయాలి.

## వైరా నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రామారావు



**ప్రజాపక్షం/వైరా:** నూతన సబ్ ఇన్స్‌పెక్టర్‌గా రామారావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం టాస్క్‌ఫోర్స్ ఎస్సైగా విధులు నిర్వహించి బదిలీపై వచ్చిన రామారావు వైరా పోలీస్‌స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై రామారావు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. మండలంలో శాంతి భద్రతలను కాపాడేందుకు పోలీస్ సిబ్బందికి సహకరించాలని అన్నారు.

## నిప్పంటుకుని వృద్ధురాలి మృతి



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** మండల పరిదిలోని తుమ్మూరు గ్రామంలో మంటల్లో చిక్కుకొని ఓ వృద్ధురాలు మృతి చెందిన ఘటన శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... తుమ్మూరు గ్రామానికి చెందిన ఓరుగంటి నరసమ్మ (74) అనే వృద్ధురాలు తన పొలంలో ఉన్న పంట వ్యర్థాలను కాల్చేందుకు పొలానికి వెళ్ళి, వరిగడ్డి దుబ్బులకు నిప్పు పెట్టటంతో మంటలు క్షణాల్లో నరసమ్మ చుట్టు వ్యాపించాయని, మంటల మధ్యలో నరసమ్మ చిక్కుకున్న నరసమ్మకు నిప్పు అంటుకుని శరీరంపై ఉన్న బట్టలు మొత్తం కాలిపోయాయని, గమనించిన స్థానికులు నరసమ్మను హుటాహుటిన ఆసుపత్రికి తీసుకెళ్లే ప్రయత్నం చేయగా, నరసమ్మ మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న సత్తుపల్లి పోలీస్‌లు ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చెరువులో పూడికతీత పనులు ప్రారంభం



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** మండల పరిదిలోని కాకర్లపల్లి గ్రామంలో గల ఊర చెరువులో పట్టణంలోని సర్వరాయ షుగర్స్ కంపెనీ ఆద్వర్యంలో చేపట్టిన చెరువు పూడిక తీత పనులను నీటి పారుధల శాఖ ఏఈ లక్ష్మి నారాయణ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఈ లక్ష్మి నారాయణ మాట్లాడుతూ ఊరచెరువు చుట్టూ సుమారు 300 ఎకరాల ఆయకట్టు ఉందని, చెరువులో పూడిక తీయటం వల్లన నీటి నిలువ సామర్థ్యం పెరిగి రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని, అంతేకాకుండా పూడిక తీసిన మట్టిని పొలాలలో నింపడం ద్వారా భూసారం పెరిగి పంటలు బాగా పండుతాయన్నారు. పూడికతీత పనులకు నిధులు కేటాయించిన కిన్లే యాజమాన్యానికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తమ్మిశెట్టి గణేష్, సుబ్బారావు, కంచర్ల రమేష్, వేణు, నరసింహరావు, కిన్లే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాయిస్ఫూర్తిలో రెండో అంతర్జాతీయ సెమినార్



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** మండల పరిధిలోని బేతుపల్లి గంగారంలో గల సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో 2వ అంతర్జాతీయ కాన్ఫరెన్స్ ఆన్ రీసెంట్ ట్రెండ్స్ ఇన్ ఇంజనీరింగ్ అండ్ మేనేజ్ మెంట్ సైన్స్ పై శనివారం సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్ కు ముఖ్య అతిథులుగా కీనోట్ స్పీకర్స్ డా. తిరువీధుల గోపికృష్ణ, సిబోలిక్ ఆర్టిఫిషయల్ ఇంటలిజెన్స్ పై డా. సాద్ తాహెర్ ప్రొఫెసర్ ఎఫెక్ట్ అఫ్ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ఇన్ ది ఇండస్ట్రీ అండ్ ట్రాన్స్ఫర్మేషన్ విచ్ అర్ రిక్విరెడ్ ఇన్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ మేనేజ్ మెంట్ పై విద్యార్థులకు వివరించారు. ఇంజనీరింగ్ మేనేజ్మెంట్ సైన్స్‌లో ఇటీవలి ధోరణులపై అంతర్జాతీయ సమావేశం అనేది అనేక విభిన్న సమావేశాలను కలిగి వివిధ విభాగాలలో ఇంజనీరింగ్, సాంకేతికత నిర్వహణలో తాజా పురోగతులపై దృష్టి పెడుతుందన్నారు. ఈ సమావేశాలు తరచుగా నిపుణులు, విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణులు తమ పని,ఆలోచనలను పంచుకోవడం, నైపుణ్యాలు(తెలివి తేటలు) మార్పిడిని పెంపొందించుకోవడం ఈ వేదికలు అందిస్తాయన్నారు. ఈ కాన్ఫరెన్స్ ద్వారా ఆర్టిఫిషయల్ ఇంటలిజెన్స్(ఏఐ)లో రానున్న కొత్త టెక్నాలజికల్ చేంజెస్ ని తెలుసుకోవడం ద్వారా దానికి అనుగుణంగా ఎలా తయారు అవ్వాలో తెలుస్తుందన్నారు. ఈ కాన్ఫరెన్స్ లో విద్యార్థినీ, విద్యార్థులు, ఇతర కళాశాలల ఫ్యాకల్టీ మెంబర్స్, రీసెర్చ్ స్కాలర్స్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాధికులు, హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత, రాజ్యసభ సభ్యులు, సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డా. బండి.పార్థ సారథిరెడ్డి ప్యాట్రన్ గా, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విద, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి, ప్రోగ్రాం చైర్ పర్సన్, కన్వీనర్ గా కళాశాల ప్రిన్సిపాల్ డా.వూటుకూరి శేషారత్న కుమారి, కోకన్వీనర్ గా సియస్ యం(ఏఐ అండ్ యంయల్,ఏఐ అండ్ డియస్) విభాగాధిపతి డా.తోటకూర వీరన్న ,ఆర్గనైజింగ్ సెక్రటరీగా డా. జి.కిషోర్ కుమార్ ఆర్ అండ్ డి హెడ్, న్యూజెన్ ఇన్ఫోటెక్, అన్ని ఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు, ఫ్యాకల్టీ మంబెర్స్, విద్యార్థినీ, విద్యార్థులు మొదలగువారు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** పేదల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు అన్నారు. మండల కేంద్రం లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల కు వరంలాంటిదని పేర్కోన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి సిఫారస్ తో అనేక మంది లబ్ధిదారులకు సహాయ నిధి అందుతుందని అన్నారు. పేదలకు సన్న బియ్యం అందించే ఘనత కాంగ్రెస్ కు దక్కుతుందని అన్నారు. దశల వారీగా అన్ని సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ చెరున్ శాఖమూరి రమేష్ కాంగ్రెస్ నాయకులు జెరిపోతుల అంజినీ, బచ్చలకూరి నాగరాజు, వెంకన్న, బొందయ్య, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్, లక్కం ఏడుకొండలు, గొర్ల శ్రీనివాస్, గురవయ్య, చిట్యాల రమేష్, మరికంటి రమేష్,తేజావత్ శివాజీ, గందు సైదులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌ని కలిసిన ఎస్సై పుప్పాల



**ప్రజాపక్షం/వైరా:** వైరా ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన పుప్పాల రామారావు శనివారం వైరాలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. అనంతరం అక్కడే ఉన్న జిల్లా కాంగ్రెస్ అధ్యులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావును ఎస్సై రామారావు కలిశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పమ్మి అశోక్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## తెలుగుదేశం నూతన గ్రామ కమిటీలు ఎన్నిక





**ప్రజాపక్షం/వైరా:** ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి జరిగే నూతన కమిటీలో భాగంగా వైరా మండల పరిధిలో గల నారపనేనిపల్లి, గరిపాడు, ముసలిమడుగు గ్రామ అధ్యక్షులు, కార్యదర్శిలు, కమిటీ సభ్యులు ఎన్నుకున్న సందర్భంగా వైరా తెలుగు దేశం పార్టీ ఆఫీసులో కమిటీలు సన్నాహక సమావేశాలు మండల పార్టీ అధ్యక్షులు సురేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన నియోజకవర్గ ఇంచార్జి చెరుకూరి చలపతి, పరిశీలకుడు వాసిరెడ్డి రామనాథం సమక్షంలో నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారరు మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారిని పార్టీ ఎల్లప్పుడు గుర్తుపెట్టుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్సా రామకృష్ణ, మోతుకూరి వెంకటేశ్వరరావు, మధుసూదన్‌రావు, అమరనేని వేణుగోపాలరావు, మాదినేని నారాయణ, కాంతారావు, రాము, మురళి, కృష్ణయ్య, సూర్యదేవర వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు శ్రీనన్న కానుక



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నూతన వధువరులకు శ్రీనన్న కానుక ను అందించారు. మండలం లోని కోనాయిగూడెం గ్రామంలో శనివారం వివాహం చేసుకుంటున్న నాగరాజుమమత నూతన వధువరులను మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు చేతుల మీదుగా పట్టు వస్త్రలను అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, మాజీ సర్పంచ్ పెంటమళ్ల పుల్లమ్మ, మాజీ ఎంపీటీసీ కొమ్మినేని పుష్పావతి, గ్రామ కమిటి అధ్యక్షుడు కొచ్చేర్ల శ్రీనివాసరావు, నాయకులు కొమ్మినేని శ్రీదేవి, పాకనాటి కన్నారెడ్డి, మేకల అర్జున్, వెంకటరెడ్డి, పగడాల సైదులు, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.